# శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయము

## అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, వై.యస్.ఆర్.భవన్, తిరుపతి-2

## ప్రవేశ ప్రకటన

**ప్రవేశ ప్రకటన నెం. 1/ఎగ్జామ్స్/2012** **తేది:29-05-2012**

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో రెండు సంవత్సరములపాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు పలమనేరు, మడకశిర, గరివిడి, వెంకటరామన్నగూడెం, కరీంనగర్, మహబూబ్‌నగర్, రాపూర్, సిద్ధిపేట, రామచంద్రాపురం, మామనూరు నందు గల పశుసంవర్ధక పాలిటెక్నిక్‌లు, భావదేవరపల్లిలోని మత్స్యపాలిటెక్నిక్‌లలో 2012-13 విద్యాసంవత్సరంలో ప్రవేశము కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. బోధనా భాష తెలుగు.

**అర్హత:**

(1) పదవ తరగతి (ఎస్.ఎస్.సి) లేదా తత్సమాన పరీక్షయందు 55 శాతం (హిందీకాక), ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులకు 45 శాతం (హిందీ కాక) మార్కులతో ఉత్తీర్ణత పొంది యుండవలెను. పదవ తరగతి కంపార్టుమెంటులో ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా ఈ కోర్సుకి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

(2) గ్రామీణ ప్రాంతము (మున్సిపాలిటీ పరిధిలో లేని) లోని పాఠశాలలందు కనీసం నాలుగు సంవత్సరములు చదివిన వారు మాత్రమే అర్హులు.

(3) వయస్సు ఆగష్టు 31, 2012 నాటికి 15-22 సంవత్సరములమధ్య ఉండవలయును. (4) ఇంటర్మీడియెట్ పాసైనవారూ మరియు దానికంటే పై చదువులు చదివినవారు అనర్హులు.

దరఖాస్తు మరియు ప్రాస్పెక్టస్ కొరకు జనరల్ అభ్యర్థులు రూ. 300/- (మూడు వందలరూపాయలు) మరియు ఎస్.సి ,ఎస్.టి అభ్యర్థులు రూ.250/- (రెండు వందలయాభై రూపాయలు) చెల్లించి వ్యక్తిగతంగా గాని లేదా జాతీయ బ్యాంకునందు Comptroller, Sri Venkateswara Veterinary University, Tirupati వారి పేర క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టును రూ. 36/- పోస్టల్ స్టాంపులు అతికించిన సొంత చిరునామా గల 11" x 5" సైజు కవరుతో జతపరచి పోస్టుద్వారా పంపి ఈ క్రింది వారిలో ఎవరి వద్దనైనా తేది. 01-06-2012 నుండి 27-06-2012 వరకు పొందవచ్చును. పోస్టల్ ఆర్డరుగాని, మనియార్డర్లుగాని స్వీకరించబడవు.

**దరఖాస్తులు విక్రయించు చోటు:**

అసోసియేట్ డీన్, పశువైద్య కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్- 500 030 మరియు కోరుట్ల (కరీంనగర్ జిల్లా-505 326), తిరుపతి (చిత్తూరు జిల్లా-517502), ప్రొద్దుటూరు (కడప జిల్లా- 516 360), ఎన్.టి.ఆర్ పశువైద్య కళాశాల, గన్నవరం (కృష్ణాజిల్లా-521102) మరియు ఫిషరీస్ కళాశాల, ముత్తుకూరు (నెల్లూరు జిల్లా-524 344) మరియు ప్రిన్సిపాల్, పశుసంవర్ధక పాలిటెక్నిక్, గరివిడి (విజయనగరం జిల్లా-535 101), రాపూరు (నెల్లూరు జిల్లా - 524408), పలమనేరు (చిత్తూరు జిల్లా- 517 408) , మడకశిర (అనంతపురం జిల్లా-515 301), కరీంనగర్ (కరీంనగర్ జిల్లా-505 002), మహబూబ్‌నగర్ (మహబూబ్‌నగర్‌జిల్లా - 509 001), రామచంద్రాపురం (తూర్పుగోదావరి జిల్లా- 533 255), సిద్ధిపేట (మెదక్ జిల్లా - 502 276), వెంకటరామన్నగూడెం (పశ్చిమ గోదావరిజిల్లా- 534 101), మామనూరు (వరంగల్ జిల్లా - 506 166) మరియు ఫిషరీస్ పాలిటెక్నిక్, బావదేవరపల్లి, (కృష్ణాజిల్లా-521 120).

అన్ని వివరములతోపాటు పూర్తిచేసిన దరఖాస్తు 30-06-2012 తేది సాయంత్రం 4.00 గంటలలోపుగా రిజిస్ట్రారు, శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయము, తిరుపతికి చేరునట్లు పంపవలెను. గడువు తరువాత చేరు దరఖాస్తులు గాని, తపాలజాప్యము వలన ఆలస్యముగా చేరు దరఖాస్తులుగాని ఎట్టి పరిస్థితులలోను అంగీకరించబడవు. పశుసంవర్ధక (నీలమురంగు ధరఖాస్తు), మత్స్యపరిశ్రమ (తెలుపు రంగు ధరఖాస్తు) కోర్సులకు వేరువేరు దరఖాస్తులు పంపించుకొనవలయును. విశ్వవిద్యాలయమువారు కాల్‌లెటర్స్ (పోస్టు) ద్వారా అర్హులైన అభ్యర్థులకు మాత్రమే కౌన్సిలింగ్ జరుగు తేదీ మరియు ప్రదేశమును తెలియపర్చుదురు. వివరములకొరకు దగ్గరలో వున్న ప్రిన్సిపాల్, పశుసంవర్ధక పాలిటెక్నిక్ కాలేజీలోగాని లేదా ప్రిన్సిపాల్, మత్స్యపరిశ్రమ పాలిటెక్నిక్ కాలేజీలోగాని సంప్రదించవచ్చును.

పి. సుధాకర రెడ్డి

రిజిస్ట్రారు